జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 | సంచిక :294 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 26 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్నే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక
CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్
తారీఫ్
బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-
బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-
ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్

2వ



## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు

బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్

2వ

# ఎమర్జెన్సీ దేశ చరిత్రలో ఓ చీకటి రోజు



పాలకులు ఎలా ఉండకూడదో జగన్ నిరూపించారు

ఐదేళ్ల పాటు ఏపిలోనూ జగన్ ఎమెర్జెన్సీ తరహా పాలన

కూటమితో నిరంకుశ ప్రభుత్వాన్ని కూల్చేశాం

సంవిధాన్ హత్యా దివస్ కార్యక్రమంలో చంద్రబాబు

విజయవాడ: దేశంలో ఎమర్జెన్సీన్సీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయని, ఆ అరాచక, అప్రజాస్వామిక పాలన నేటికీ మానని గాయంగా మిగిలిందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఆరేళ్ల కిందట ఇదే రోజు ప్రజా వేదిక కూల్చారని.. ప్రజావేదిక కూల్చివేతకు ఆరేళ్లు సందర్భంగా ఈ సంవిధాన్ హత్యా దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'ప్రజావేదిక కూల్చివేతతో గత ప్రభుత్వం విధ్వంస పాలనకు తెరతీసింది. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పాలన గత ఐదేళ్లూ చూశాం. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన 'సంవిధాన్ హత్యా దివస్' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటు లేదు. నియంతలకు చోటులేదని ఓటుహక్కు ద్వారా ప్రజలు చాటిచెప్పారు. కూల్చివేత నేతలను పంపించి.. పునర్నిర్మాణ బాధ్యతలు మాకు ఇచ్చారు. రాష్ట్ర పురోగతి కోసం కసి, పట్టుదలతో పనిచేస్తున్నాం అని అన్నారు. 1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి నేటితో 50 ఏళ్లని చెప్పిన చంద్రబాబు.. ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులూ గుర్తు పెట్టుకోవాలని, మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని ముఖ్యమంత్రి అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు. ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు.. ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన సాగిందన్నారు. దీంతో పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని బాబు చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే ఐదారు తరాలు చూస్తారని, రాజకీయ నాయకుడిని ఎన్నుకునేటప్పుడు అదే విషయాన్ని ఎందుకు పాటించరని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు. చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. దాడులు, విధ్వంసం, విద్వేషంతో సాగుతున్న పాలనను అంతమొందించేందుకే తాను, పవన్ కల్యాణ్ చేతులు కలిపామని చెప్పారు. విధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా వేసిన తొలిడుగుకు ప్రధాని మోదీ సహకరించారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన పదునైన ఆయుధం ఓటు హక్కని తెలిపిన చంద్రబాబు.. మంచి రోజులతోపాటు చీకటి రోజుల్నీ గుర్తుపెట్టుకుంటేనే మంచి-చెడును బేరీజు వేయగలమన్నారు. మంచి చెడుల వ్యత్యాసంపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు సంవిధాన్ హత్యా దివాస్ కార్యక్రమానికి మోదీ శ్రీకారం చుట్టారని వెల్లడించారు. దేశ చరిత్రలో అతిపెద్ద చీకటి దినం జూన్ 25 ఎమ్జ్జం÷న్సీ విధించిన రోజని చెప్పిన ముఖ్యమంత్రి.. నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాశారని మండిపడ్డారు. రాజ్యాంగ మూలాలను మర్చిపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హితవు పలికారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూలదోస్తే, తిరిగి గద్దెనెక్కటం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

## స్వతంత్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం



అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం

జనసేనాని, డిప్యూటి సింఎం పవన్ కళ్యాణ్

2వ

## రప్పా రప్పా అంటే ప్రజలే తిరగబడడం ఖాయం



2వ

జగన్ బ్యాచ్ ఆటలు ఇకముందు సాగవు

జగన్ ప్రచార పిచ్చితో ముగ్గురు దుర్మరణం

హోంమంత్రి వంగలపూడి అనిత

## రెడ్‌బుక్ పేరు వింటే వైకాపా నేతలకు గుండెపోటు

తప్పులుంటే సరిదిద్దుకుని ముందుకు వెళతాం

మచిలీపట్నం టిడిపి కార్యకర్తల సమావేశంలో లోకేశ్



**మచిలీపట్నం:** రెడ్‌బుక్ పేరు వింటే వైకాపా నేతలకు గుండెపోటు వస్తోందని మంత్రి లోకేశ్ ఎద్దేవా చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం విచ్చేసిన లోకేశ్‌కు మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, తెదేపా శ్రేణులు ఘనస్వాగతం పలికారు. తెలుగు మహిళలు హారతి ఇచ్చారు. తల్లికి వందనం అమలు చేసినందుకు సంతోషంగా ఉందని మహిళలు ధన్యవాదాలు తెలిపారు. పిల్లలను చదివించేందుకు ఏ తల్లీ ఇబ్బంది పడకూడదనే తల్లికి వందనం అమలు చేశామని లోకేశ్ తెలిపారు. వైకాపా నేతలు మహిళలను కించపరిచేలా ఎలా మాట్లాడారో చూశామన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను గౌరవించే పరిస్థితి ఉంటుందన్నారు. త్వరలో పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పెడతామన్నారు. సమాజంలో మార్పు రావాలి, మహిళలతో మాట్లాడే విధానం మారాలన్నారు. చట్టాలు, డబ్బులతో ఆ మార్పు రాదన్నారు. బ్రాహ్మణి సహకారం లేకపోతే తాను ఏం చేయలేనని అన్నారు. తన తల్లి త్యాగం చేయకపోతే చంద్రబాబు రాష్ట్రానికి సేవ చేయలేరని అన్నారు.

## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.



2వ

## స్థానిక సంస్థల ఎన్నికలపై కీలకతీర్పు

90 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు

## కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు : కవిత



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ దమ్ము గురించి మాట్లాడే అర్హత సీఎం రేవంత్‌రెడ్డికి లేదని.. ఆయన దమ్మేంటో కాంగ్రెస్ పెద్దలకు తెలుసునని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంకతం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.



2వ

## నేటినుంచి నగరంలో బోనాల సందడి

తొలిబోనం గోల్కొండతో ప్రారంభం

నెలరోజుల పాటు బోనాల జాతర

ఉదయం

## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

న్యూఢిల్లీ: తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేందప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 2 వేల కోట్ల నిధులు ఆగిపోయాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ కులగణనలో 90 శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి, నిజమైన బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అమ్మకుండా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల భూములను వెనక్కి అడుగుతున్న తెలంగాణ ప్రభుత్వం వాటిని అమ్మాలని భావిస్తుందా అని నిలదీశారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం భూముల అమ్మకాన్ని మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ భూముల అమ్మకాన్ని అడ్డుకొని తీరుతామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హెచ్చరించారు. బీసీ కులగణన హైదరాబాద్‌లో జరగలేదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పరిశీలిస్తుందని సూచించారు. కాళేశ్వరం కమిషన్ సీరియల్‌గా నడుస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి అయిందని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ తాను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి జరిగి ఉండొచ్చని.. తాను అప్పుడు పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. ఫార్ములా ఈ రేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఏడాది కాలం నుంచి సాగదీస్తున్నారని విమర్శించారు. అసలు ఈ కేసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఈ ఫార్ములా రేస్ కేసులను సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

సిద్దిపేట: బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీశ్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీశ్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలిసి ఐక్యతతో ముందుకు పోతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కీలకతీర్పు

హైదరాబాద్: ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు కీలకతీర్పునిచ్చింది. 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 30 రోజులు సమయం కావాలని ప్రభుత్వం కోరింది.. ఎలక్షన్ కమిషన్ 60 రోజుల సమయం కోరింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ మాధవి బెంచ్ ధర్మాసనం మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇక, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాదాపు ఆరు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై గత కొన్నాళ్లుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఎన్నికల నిర్వహణపై నల్గొండ జిల్లా సర్పంచులు పిటిషన్లు వేశారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు.

# నేటినుంచి నగరంలో బోనాల సందడి



హైదరాబాద్: నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు.

చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.



## రప్పా రప్పా అంటే ప్రజలే తిరగబడడం ఖాయం

అమరావతి: వైకాపా మూకలు మరోసారి రప్పా రప్పా అంటే ప్రజలే తిరగబడేలా ఉన్నారని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. జగన్, ఆయన బ్యాచ్ ఆటలు ఇక సాగవన్నారు. పల్నాడు పర్యటనలో జగన్ ముగ్గురి ప్రాణాలు తీశారంటూ మండిపడ్డారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే పిల్లలు కూడా పక్కకు తప్పుకొంటారని.. జగన్ ప్రచార పిచ్చి వల్లే మధు అనే యువకుడి ప్రాణం పోయిందన్నారు. వైకాపా కుట్రల పట్ల ప్రజలను అప్రమత్తం చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. ఎక్కడ, ఎవరు చనిపోతారా?అని ఎదురుచూసే జగన్ స్వభావం అర్థమవుతోందని తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి హోం మంత్రి వంగలపూడి అనిత గట్టి వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ మూకలు ఇంకోసారి రప్పా రప్పా అంటే ప్రజలు ఎదురు తిరిగి కొడతారని హెచ్చరించారు. జగన్ అతని బ్యాచ్ ఆటలు ఇకపై సాగవని వార్నింగ్ ఇచ్చారు. బుధవారం సచివాలయంలో హోం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్ పల్నాడు జిల్లా పర్యటనతో ముగ్గురు ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే చిన్న పిల్లలు కూడా పక్కకు తప్పుకుంటారని.. కానీ జగన్ తన కాన్వాయ్‌ని రోడ్డు మీదనే ఉంచడంతో అన్యాయంగా ఓ యువకుడు ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రచార పిచ్చితో మధు అనే యువకుడి ప్రాణం పోయిందని అన్నారు. ఆ రోజు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే మధు బతికేవారని తెలిపారు. పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా అని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. మైండ్ గేమ్‌లతో వైసీపీ మూకలు చేస్తున్న కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. జగన్ తాలూకూ సైకో నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. విధ్వంసం, విద్వేషానికి బ్రానీడ్ అంబాసిడర్ జగన్ అని ఆరోపించారు. ఎక్కడ ఎవరూ చనిపోతారా అని ఎదురు చూస్తున్న ఆయన స్వభావం అందరికీ అర్థమవుతోందని చెప్పుకొచ్చారు. ఎమ్జ్గ్గ÷న్సీ విధించిన రోజునే జగన్ ప్రజావేదిక కూల్చారని హోం మంత్రి అనిత మండిపడ్డారు. విధ్వంసాలను మళ్లీ రెచ్చగొట్టేందుకు జగన్ సిద్ధమవుతున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచి రాష్ట్రంలో ఎమ్జ్గ్గ÷న్సీ పాలనే నడిచిందని ఆక్షేపించారు. ఇప్పుడు నీతులు చెబుతున్న జగన్‌కు గత ఐదేళ్ల విధ్వంసాన్ని అతనికే గుర్తు చేయాలని అన్నారు. నోటి పారుదల శాఖ నుంచి అంబటి రాంబాబు ఇంకా బయటకు రానట్లున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. అంతకుముందు... సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు హోం మంత్రి అనిత. గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు.

## జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలి: షర్మిల



అమరావతి: వైకాపా అధినేత వైఎస్ జగన్ చేసే ర్యాలీలు, బల ప్రదర్శనలను నిషేధించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలీసుల సూచనలను పాటించకుండా జగన్ తప్పు చేశారన్నారు. ఇటీవల పల్నాడులో జగన్‌తో కరచాలనం చేసేందుకు వచ్చి ఓ వృద్ధుడు కారు కింద పడ్డాడని.. అయినా డ్రైవర్ పట్టించుకోకుండా వెళ్లారని ఆమె మండిపడ్డారు. కనీస మానవత్వం లేకుండా పక్కకు లాగి ర్యాలీగా వెళ్లారన్నారు. సొంత పార్టీ కార్యకర్తపైనా మానవత్వం లేకుండా జగన్ వ్యవహరించారంటూ షర్మిల ఆక్షేపించారు. ఇలాంటి ర్యాలీలను నిషేధిస్తేనే సామాన్యులకు ఊరట ఉంటుందన్నారు. లేకుంటే ప్రమాదాలు జరిగినా పట్టించుకోరని అన్నారు.

## డ్రగ్ కేసులో మాజీ మంత్రి అరెస్టు

పంజాబ్: పంజాబ్ రాష్ట్రానికి సంబంధించిన 2021 నాటి డ్రగ్స్ కేసులో శిరోమణి అకాలీదళ్ సీనియర్ నాయకుడు, ఆ రాష్ట్ర మాజీ మంత్రి విక్రమ్ సింగ్ మజీతియా అరెస్టయినట్లు తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున విజిలెన్స్ అధికారులు అమృత్‌సర్‌లోని మజీతియా నివాసంలో ఆకస్మిక సోదాలు చేశారు. విక్రమ్ మజీతియా శిరోమణి అకాలీదళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు సొంత బావ. ఆయన గతంలో పంజాబ్ రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆయన భార్య గనీవే కౌర్ మజీతియా ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021 నాటి డ్రగ్స్ కేసులో విక్రమ్ మజీతియా నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సిట్.. మజీతియాకు, ఆయన కుటుంబానికి సంబంధించిన కంపెనీల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించింది. ఈ క్రమంలో ఇవాళ విజిలెన్స్ బ్యూరో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మజీతియా ఇంటిపైకి రైడింగ్‌కు రావడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ సందర్భంగా మజీతియా, మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. కేసులో ఎవరినైనా అరెస్ట్ చేశారా..? అన్న ప్రశ్నకు అమృత్‌సర్ ఆర్పీఎస్ సంధూ అవునని చెప్పారు. అరెస్టయిన వాళ్లను ఇక్కడ నుంచి తీసుకెళ్లామని తెలిపారు. ప్రస్తుతం ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని అన్నారు.

## నేడు అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన

రాజమండ్రి:అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్రమంత్రి షెకావత్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమలంఓ పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం రాజమండ్రిలో పర్యటించనున్నారు. కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో కలిసి అఖండ గోదావరి ప్రాజెక్ట్‌కి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 8.35 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి రాజమండ్రి ఎయిర్ పోర్టుకు ఆయన బయలుదేరనున్నారు. 9.30 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు ఉప ముఖ్యమంత్రి చేరుకోనున్నారు.

9.35 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుమార్గాన బయలుదేరి 10 గంటలకు రాజమండ్రి పుష్కరఘాట్‌కు వెళ్తారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు పుష్కరఘాట్ వద్ద కేంద్రమంత్రి షెకావత్‌తో కలిసి డిప్యూటీ సీఎం అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ శంకుస్థాపనలో పాలుపంచుకుంటారు. 11.30 గంటల నుంచి 12.20 వరకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం బొమ్మూరులో రీజనల్ సైన్స్ సెంటర్‌ని కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 2.40 గంటల నుంచి 13.10 గంటల వరకు రాజానగరం నియోజకవర్గం, దివాన్ చెరువులో పారెస్ట్ అకాడమీ శంకుస్థాపనలో పవన్ కల్యాణ్ పాల్గొంటారు. 1.30 గంటల నుంచి 2.30 వరకు రాజమండ్రిలోని హోటల్ మంజీరాలో ఆయన బస చేయనున్నారు. 2.30 గంటలకు రాజమండ్రి హోటల్ మంజీరా నుంచి బయలుదేరి 2.50కి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు డిప్యూటీ సీఎం చేరుకోనున్నారు. 2.55 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 3.50కి బేగంపేట ఎయిర్‌పోర్టుకి పవన్ కల్యాణ్ చేరుకోనున్నారు.

## అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జీఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు.

ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

# కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ పై డీఈవో ప్రకటనలు మానేసి చర్యలు తీసుకోవాలి-డివైఎఫ్ఐ

**ఉదయంన్యూస్ :దేవనకొండ జూన్ 25**



జిల్లావ్యాప్తంగా కార్పొరేటు ప్రైవేటు పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పుస్తకాల వ్యాపారం, అధిక ఫీజులు వసూలు, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకపోవడం లేదని తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు రోజు డీఈఓ, కలెక్టర్, ఎంఈఓ లకు విన్నవించుకుంటున్న డీఈవో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రవేట్ స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని పేపర్ ప్రకటనలు తప్ప వాటి మీద కఠిన చర్యలు తీసుకున్నది లేదని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు రాయుడు, కే.శ్రీనివాసులు తెలిపారు. ప్రకటన మానేసి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారు, పాఠశాలలనే పుస్తకాల వ్యాపారంగా మార్చేస్తున్న, విద్య హక్కు చట్టం ప్రకారం జాయిన్ అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, డిజిటల్ కంటెంట్, కరాటే తదితర పేర్లతో బలవంతంగా డబ్బులు వసూలు చేస్తుంటే విద్యార్థుల తల్లిదండ్రులు అనేకమార్లు విన్నవించుకుంటున్న, కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అధికారులు మాత్రం చర్యలు తీసుకుంటామని ప్రకటనలు చేస్తున్నారు తప్ప కఠినంగా కార్పొరేట్ ప్రవేట్ స్కూల్ లపై వ్యవహరించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం భారత పార్లమెంటు చేసిన చట్టాన్ని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించి యదేచ్ఛగా విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తుంటే ఎందుకని నోరు మూసుకొని కూర్చుందని ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గాలిలో మేడలు కట్టే విధంగా విద్యా వ్యవస్థను చక్క దిద్దుతున్న అని మీడియా, సోషల్ మీడియాలో పోస్ట్ లు తప్ప అడ్డ గోలు గా నడుపుతున్న దేవనకొండ గ్లోబల్ స్కూల్, కర్నూల్ నారాయణ, భాష్యం, శ్రీ చైతన్య ఇతర ప్రవేట్ పాఠశాలలపై చర్యలు శూన్యమని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వానికి ఏ మాత్రం ఇసుమంత చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నిబంధనలను ఉల్లంఘించిన కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలుగుదేశం నాయకులే కార్పొరేట్ విద్యాసంస్థలను నడుపుతున్నారు కాబట్టి ఇలా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని భావించాల్సి వస్తుందని తెలిపారు.

# పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కరించేది ఎప్పుడు ?

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భూ సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు యంబడి పోలయ్య డిమాండ్ చేశారు. కాశినాయన మండలంలో దాదాపు వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు నకిలీ పత్రాలతో ఆక్రమించారని పలుమార్లు ఫిర్యాదులు పోరాటాలు చేసిన జిల్లా అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అక్కెంగుండ్ల గుండ్ల గ్రామ పొలంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి సుమారు 230 ఎకరాలు,బసనపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు సుమారు 350 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన అధికారుల్లో ఎటువంటి చలనం లేదన్నారు.. పేదవాడికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వడానికి కష్టంగా ఉంటే.. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి ఏ విధంగా రికార్డులలో ఎక్కించారని ప్రశ్నించారు. అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లె, ఇటుకులపాడు గ్రామ పొలాలను సమగ్ర విచారణ చేసేందుకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేశామన్నారు తప్ప ఇంతవరకు దాని ఊసే లేదన్నారు.. పేదలు సాగు చేసుకుంటున్న భూముల కోసం పోరాడితే తమపై



కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం ఇది న్యాయమేనా అని ప్రశ్నించారు.. ఎన్ని కేసులు పెట్టినా ప్రజల పక్షాన పోరాడమే తమ లక్ష్యం అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములను ఆక్రమించిన వాటిని స్వాధీనం చేసుకొని సాగు చేసుకుంటున్న పేద బడుగు బలహీన వర్గాలకు భూ పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు..వీటన్నిటిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీలను ఏకం చేసుకుని పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతామని హెచ్చరించారు..

# వైసీపీ మళ్లీ అధికారంలోకి రానే రాదంటున్న కూటమి పెద్దలు..

**చంద్రబాబు, పవన్ మాటల వెనకున్న మర్మమేంటి?**

**ఉదయం న్యూస్**



మీ బెదిరింపులకు భయపడేది లేదంటున్నారు, వైసీపీ మళ్లీ రాదు గాక రాదని బలంగా చెబుతున్నారు. ఎక్స్ ట్రాలు చేస్తే మక్కీలు విరుగుతాయని వార్నింగ్ ఇస్తున్నారు. కూటమి లాంగ్ లివ్ అని నమ్మకంగా ఉన్నారు. అటు చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్ మాటల వెనకున్న మర్మం ఏంటి? వాళ్లది ధైర్యమా? ఆత్మస్థైర్యమా? వైసీపీ కోలుకునే సిచువేషన్ లేదన్న అంచనా? లేక కూటమి దగ్గర ఇంకేమైనా అస్త్రాలు ఉన్నాయా?ఏపీ పాలిటిక్స్‌లో మళ్లీ జగన్ వర్సెస్ పవన్ ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్‌గా మారుతోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరకు ఆ ఇద్దరి మధ్య నెక్స్ట్ లెవల్‌లో మాటల యుద్ధం కొనసాగింది. ఇక ఏడాదిగా చూస్తే జగన్, పవన్ మధ్య అప్పుడప్పుడు డైలాగ్ వార్ నడుస్తున్నా ఇష్యూ బేస్డ్‌గా మాట్లాడి అక్కడితో వదిలేస్తున్నారు. ఇప్పుడు మరోసారి జగన్, వైసీపీపై పవన్ కౌంటర్లు వేస్తుండటంతో రాజకీయ వేడి రాజుకుంటోంది.జగన్ రెంటపాళ్ల పర్యటనలో ప్లకార్డులు, ఆ తర్వాత ఆయన కామెంట్స్‌తో పొలిటికల్ హీట్ పెరిగింది. వైసీపీ, జగన్ టార్గెట్‌గా పవన్ స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు. తొక్కి నార తీస్తామని, మక్కెలు విరగగొట్టి కూర్చోబెడతామంటున్నారు పవన్. అసాంఘిక శక్తులను ఏరివేస్తామన్నారు. రోడ్లెక్కి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే అసలు ఊరుకోమంటున్నారు. గొంతు కోస్తామని అంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సరదాగా ఇక్కడ ఎవరూ కూర్చోలేదంటున్న పవన్..అధికారంలో ఉన్నపుడు అరాచకాలు సృష్టించారని ఇపుడు కూడా అలాగే చేద్దామనుకుంటే లైట్ తీసుకునే ముచ్చటే లేదంటున్నారు.అంతే కాదు కూటమి ఐక్యతకు తాను ప్రాధాన్యత ఇస్తాననని 20 ఏళ్లు కూటమే అధికారంలో కొనసాగుతుందని క్లారిటీగా చెబుతున్నారు పవన్. మళ్లీ జగన్ ప్రభుత్వం రానే రాదు..తాను మాట ఇస్తున్నానంటున్నారు పవన్. కనీసం పదిహేనేళ్లు కూటమి పవర్‌లో ఉంటుందని భరోసా ఇస్తున్నారు.అటు సీఎం చంద్రబాబు మాట తీరులోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజలకు వాస్తవాలు చెప్పాలనే ఆలోచన బాబు ప్రసంగాల్లో స్పష్టమవుతోంది. అన్నీచేసేశామని చెప్పటం లేదు కానీ..ఊహించిన దానికంటే ఎక్కువగా..చెప్పనివి కూడా చేశామని మాత్రం చెప్పగలను అంటున్నారు చంద్రబాబు. కూటమి అధికారంలోకి వచ్చాక ఎక్కడ ప్రయాణం మొదలైందో. .ఏడాదిలో ఏం సాధించామో ప్రజలే విశ్లేషించుకోవాలని కోరుతున్నారు.అయితే అటు చంద్రబాబు, ఇటు పవన్ మాటల్లో అయితే వైసీపీ మళ్లీ అధికారంలోకి రాదనే భావన స్పష్టంగా కనిపిస్తోంది. దీని వెనుక మర్మమేంటన్న దానిపై మాత్రం పెద్దఎత్తున డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ స్కీమ్‌లలో చాలావరకు అమలు చేశారు. ఇంకా ఒకటో, రెండో స్కీమ్‌లు పెండింగ్‌లో ఉంటే..వాటిని ఎప్పటి నుంచి ఇంప్లిమెంట్ చేస్తామో షెడ్యూల్ కూడా ప్రకటించేశారు .ఇక రోడ్లు బాగు చేశారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు ఫోకస్ పెడుతున్నారు. పైగా వైసీపీ వ్యవహరిస్తున్న తీరు తమకు ప్లస్ పాయింట్ గా మారుతుందని భావిస్తున్నారట కూటమి పెద్దలు. అపోజిషన్‌లో ఉన్నప్పటికీ అరాచకాలు, అడ్డగోలు మాటలు.. మాట్లాడుతున్నారని ..వైసీపీని ప్రజలు ఓడించిందే అందుకని..రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి తప్పదని అంచనా వేస్తున్నారట కూటమి లీడర్లు.ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న స్కీమ్‌లు..ఇప్పటికీ ప్రజల్లో వైసీపీపై వ్యతిరేకత ఉందన్న నమ్మకం..కూటమి ఐక్యతే తమను తిరిగి మళ్లీ మళ్లీ నిలబెడుతుందని నమ్ముతున్నారట కూటమి అగ్రనేతలు. మొన్నటి ఎన్నికలకు ఇప్పటికి కూటమికి మైలేజ్ పెరిగిందని..చంద్రబాబు పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని భరోసాగా ఉన్నారట. అందుకే వైసీపీ మళ్లీ రానే రాదన్న గట్టి నమ్మకంతో ఉన్నారట పవన్. పైగా మళ్లీ కూటమిగా వెళ్తామని చెప్పడం ద్వారా పబ్లిక్ మూడ్‌ను మరింతగా తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తున్నారని అంటున్నారు.అయితే పవన్ మాటలను లైట్ తీసుకోలేమని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. సేమ్‌టైమ్ పవన్ అంత నమ్మకంతో చెప్తున్నారంటే కూటమి దగ్గర ఫ్యూచర్ ప్లాన్స్ ఉండే ఉంటాయంటున్నారు. ఎలక్షన్స్ ముందు ఫాలో అయ్యే స్ట్రాటజీ.. స్కీమ్‌ల ఇంప్లిమెంటేషన్ కూడా అంతా పక్కా స్కెచ్ ప్రకారమే చేసుకుంటూ వస్తున్నారని చెప్పుకొస్తున్నారు. పవన్ మాటలు నిజం అవుతాయా? జగన్ ఒంటరి పోరు ఆయన్ను తిరిగి నిలబెడుతుందా? అనేది చూడాలి.

# మద్దికెరలో టీ.బి ఎక్స్ రే పరీక్షలు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మద్దికేర మండలంలో టిబి అనుమానాస్పదం కల సుమారు 65 మందికి టిబి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణులు డాక్టర్ రాగిణి, డాక్టర్ శ్రీ లక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమం మద్దికెర మండల సర్పంచ్ బండారు సుహాసిని చేతులతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు సుహాసిని,వైద్యాధికారిణులు డాక్టర్ రాగిణి,శ్రీలక్ష్మి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం, రాత్రిపూట చమటలు పట్టడం,బరువు తగ్గిపోవడం,60 ఏళ్లకు పైబడిన వారు, పొగ తాగేవారు,మద్యం సేవించేవారు, పౌష్టికాహార లోపం ఉన్నవారు, ఇంతకుముందు క్షయ వచ్చి పూర్తిగా నయమైన వారు,వారి కుటుంబ సభ్యులు,వారి ఇరుగుపొరుగు వారందరూ టీబి గల్ల పరీక్షలు మరియు ఎక్రే పరీక్షలు చేయించుకొని టీబి ని దేశం నుండి పారద్రోలాలని,టీవీ అంతం మన పంతం అని,టీబిహారేగా దేశ్ జీతేగా అంటూ నినాదాలు ఇస్తూ బుధవారం రోజున ఆరోగ్య విద్య అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, హెల్త్ సూపర్వైజర్లు కృష్ణమ్మ,సూర్య నారాయణ,టీబీ సూపర్వైజర్ వీరన్న టీబి ల్యాబ్ సూపర్వైజర్స్ మమత, జీవిత,హెల్త్ ప్రొవైడర్లు అంజలి, మంజుల ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీ ,అంజలి సువర్ణ మరియు ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుటీర పరిశ్రమలతో ఆరోగ్య తెలంగాణ చేతివృత్తులకే చక్కటి భవిష్యత్తు!

**ఉదయం న్యూస్ వనపర్తి**




బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌లో ఏర్పాటు చేసిన బీసీ కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభించడం ఆనందదాయకం.ఈ ఎగ్జిబిషన్ ద్వారా రాష్ట్రంలోని మట్టి కళాకారులు, వెదురు పనివారు, చేనేత నిపుణులు, నీరా తయారీదారులు, చేపల వంటల కళాకారులు ఇలా అనేకమంది ప్రతిభావంతుల ప్రతిభకి వేదిక ఏర్పడింది.ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా, పర్యావరణహితమైన, ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ%ొ% చేతివృత్తులకు తోడుగా నిలిచే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తోంది.ప్రతి ఒక్కరు ఈ ప్రదర్శనకు వచ్చి, మన బడుగు బలహీన వర్గాల కళాకారులకు చేయూతనివ్వాలి. వారిని ఆదరించాలి.ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ శ వాకిటి శ్రీహరి , అడ్లూరి లక్ష్మణ్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ప్రతిభను గుర్తించే ప్రభుత్వంచేతివృత్తులకు భరోసా ఇచ్చే ప్రజా పాలనభట్టి విక్రమార్కమల్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి..

# పట్టా భూమిలోనే రిసార్ట్స్ నిర్మాణం.

**వైసిపి నేత మాజీ సర్పంచ్. పాంగి చిన్నారావు.**

**/అరకులోయ ఉదయం న్యూస్,/**






పట్ట భూమిలోనే హొటల్ (రిసార్ట్స్) నిర్మాణం జరుగుతున్నాయని, వైసిపి పెద్దల భాగస్వామ్యం ఉందని వైసిపి పార్టీ పెద్దలపై నిందారోపణలు సరికాదని మాజీ సర్పంచ్ వైసీపీ నేత పాంగి చిన్నారావ్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.అరకులోయ మండల కేంద్రం ప్రధాన రహదారి, ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఐటిడిఏ పర్యాటక కాటేజీలు ఆనుకొని పాంగి చిన్నారావు నూతనంగా నిర్మిస్తున్న హొటల్ (రిసార్ట్స్) నిర్మాణం తాను కొనుగోలు చేసిన సొంత జిరాయితి పట్టా భూమి పరిధిలోనే (హొటల్) రిసార్ట్స్ నిర్మాణం పనులు చేపడుతున్నట్లు రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు స్పష్టంగా నిర్ధారించారని పాంగి చిన్నారావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.చిన్నారావు మాట్లాడుతూ నా మీద కక్షపూరితంగా వ్యక్తిగతంగా రాజకీయంగా బురదజల్లే ఆరోపణలతో తప్పుడు రాతలతో పత్రికలలో ప్రచురిస్తూ నా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆయన తెలిపారు. నేను కొనుగోలు చేసిన సొంత భూమిలోనే బ్యాంకు లోను ఆశిస్తూ హొటల్ నిర్మిస్తున్నానని, నా జిరాయితీ పట్టా భూమిలోనే రెవెన్యూ శాఖ ల్యాండ్ కన్వెన్షన్ ధ్రువపత్రాలు కలిగి ఉన్నానని, పంచాయితీ అప్రూవల్, రెవిన్యూ సర్వే రిపోర్ట్ కలిగిన జిరాయితి సొంత పట్టా భూమిలోనే (హొటల్) రిసార్ట్స్ నిర్మాణం పనులు జరుగు తున్నాయినీ, రెవిన్యూ అధికారులు నిర్ధారించి సర్వే ధృవపత్రాలు ఇచ్చి ఉన్నారని వారు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా (హొటల్) రిసార్ట్స్ నిర్మాణం చేపడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. నూతన హొటల్ ప్రభుత్వ అనుమతి పత్రాలు పొందియున్నగాని కక్షపూరితంగా వ్యక్తిగతంగా రాజకీయంగా అనగతొక్కటానికి వైసీపీ పార్టీ పెద్దలపై నిందలు వేస్తూ తప్పుడు రాతలు వ్రాస్తున్నారని ఆయన తెలిపారు. వివిధ పత్రికల్లో తప్పుడు వార్తలకు స్పందించిన జిల్లా రెవెన్యూ, పంచాయతీ అధికారులు హొటల్ (రిసార్ట్స్) నిర్మాణం స్థలాన్ని పరిశీలించి పట్టా భూమిలోనే హొటల్ నిర్మిస్తున్నారని జిల్లా అధికారులు నిర్ధారించారని వారు తెలిపారు. కొంతమంది స్థానికుల ప్రోత్సహంతో వివిధ పత్రికల్లో తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నారని,నిజా నిజాలు తెలుసుకొని పత్రికల్లో ప్రచురించాలని, అనుమానాలు ఆరోపణాలు మంచిది కాదని అధికారులను సంప్రదించి వివరణ తీసుకుని పత్రికల్లో వార్తలు ప్రచురించాలని ఆయన సూచించారు. గిరిజన యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా హొటల్ నిర్మాణం బ్యాంకు

లోను పొందటానికి ప్రయత్నిస్తున్నానని. ప్రభుత్వ అనుమతి పత్రాలు, ప్రభుత్వా అనుమతితోనే, నేను కొనుగోలు చేసిన జిరాయితి పట్టా భూమి పరిధిలోనే హొటల్ (రిసార్ట్స్) నిర్మించుకొంటున్నాని పాంగి చిన్నారావు బుధవారం ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు.

# ఆషాఢమాసం శూన్యమాసంగా పెళ్ళిళ్ళు మొదలైన వాటికి పనికిరాకపోయినప్పటికీ ఆధ్యాత్మిక సాధనకు చాలా ముఖ్యమైనది.

**ఉదయం న్యూస్**




పూర్వ/ఉత్తరాషాఢ నక్షత్రముతో కూడిన పూర్ణిమ వచ్చే మాసం ఆషాఢము. ఆషాఢ, కార్తీక, మాఘ, వైశాఖ మాసములు ఆధ్యాత్మికంగా గొప్పవని శాస్త్రములందు చెప్పబడింది. ఆషాఢమాసం శూన్యమాసంగా పెళ్ళిళ్ళు మొదలైన వాటికి పనికిరాకపోయినప్పటికీ ఆధ్యాత్మిక సాధనకు చాలా ముఖ్యమైనది. జగమంతా వ్యాపించిన జగన్నాథుడే స్వయంగా పురుషోత్తముడిగా సుభద్రా, బలభద్రా సమేత సుదర్శన స్వాములతో కలసి ప్రజల వద్దకు వచ్చి జాతర చేసుకునే జగన్నాథ రథయాత్ర కూడా ఈ మాస విశేషములలో ప్రధానమైనది. ఆధ్యాత్మికతావు ఏ మాత్రం పురోగతి ఉండాలన్నా అవసరమైన గురువులను పూజించుకునే గురుపూర్ణిమ, చాతుర్మాస్యవ్రత ప్రారంభం, కర్కాటక సంక్రమణం ఇలా ఎన్నో ముఖ్యమైన వాటిని కలబోసుకొని ఉన్నది ఈ మాసం.శరన్నవరాత్రులు, వసంతనవరాత్రుల వలె ఆషాఢ నవరాత్రులు కూడా దేవీ పూజకు ప్రధానమైనవి. ఈ నవరాత్రులలో అమ్మవారి క్రియాశక్తిరూపమైన వారాహీదేవిని పూజించడం సంప్రదాయం.దానాలలో ఈ నెలలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు దానం చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుంది.ఈమాస ప్రారంభం నుండి రైతులకు ఆశాజనకంగా తొలకరి వర్షాలు ప్రారంభమవుతాయి. కనుకనే 'ఆషాఢస్య ప్రథమ దివసే" అని కాళిదాసు మేఘసందేశాన్ని ఆషాఢమాసంలో వచ్చే మేఘంతోనే ప్రారంభించారు.

# ఎమ్మిగనూరులో మునిసిపల్ కార్మికుల నిరసనకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం మద్దతు

**ఎమ్మిగనూరు, ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు శ్రీ యం.కె. శివ ప్రసాద్ గారి నేతృత్వంలో

రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఇంజినీరింగ్ విభాగ కార్మికుల డిమాండ్లకు మద్దతుగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా, ఎమ్మిగనూరు మునిసిపాలిటీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం పూర్తి మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మునిసిపల్ ఛైర్మన్ డా"రఘు గారు,వైస్ ఛైర్మన్ డి నజీర్ అహమ్మద్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు తక్కువ జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్న దుస్థితిని ప్రభుత్వం గమనించాలని డిమాండ్ చేశారు.వీధిదీపాల నిర్వహణ, పైపులైన్ మరమ్మత్తులు, పార్కులు, డ్రైవింగ్, కంప్యూటర్ ఆపరేషన్ వంటి అనేక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు %-% ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాల లబ్ధిలేని పరిస్థితుల్లో జీవన పోరాటం సాగిస్తున్నారని నేతలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు శివ ప్రసాద్ గారు మాట్లాడుతూ %-%మునిసిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అధిక శారీరక శ్రమతో, తక్కువ వేతనాలతో జీవిస్తున్నారు. ఇప్పటికీ పెన్షన్, హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్స్ లాంటి హక్కులు లభించకపోవడం దురదృష్టకరం. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన వీరిని గుర్తించకపోవడం బాధాకరం" అని తెలిపారు. వారికి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు ఈ ఒక్కరోజు మధ్యాహ్నం భోజన వసతి కల్పించి దగ్గరుండి కార్మికులకు భోజనాలు వడ్డించడం జరిగింది.

**ప్రధాన డిమాండ్లు:**

1. టెక్నికల్ ఉద్యోగులకు ?29,200/- మరియు నాన్ టెక్నికల్ ఉద్యోగులకు ?24,500/- నెల జీతాలు ఇవ్వాలి.
2. 15 సంవత్సరాలపైగా సేవలందిస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలి.
3. జీతంతో 55 ఆదివారాలు, 17 జాతీయ/రాష్ట్ర సెలవులు, 72 పండుగ సెలవులు ఇవ్వాలి.
4. విధి నిర్వహణలో మరణించిన వారికి ?10 లక్షలు, గాయపడిన వారికి ?5 లక్షలు పరిహారం అందించి కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలి.
5. సీనియారిటీ ప్రాతిపదికన జీతాల అమలు.
6. మునిసిపాలిటీల్లో %ఎ=% పాలసీ అమలు.
7. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని సంక్షేమ పథకాల లబ్ధి కల్పించాలి.ఈ డిమాండ్లు న్యాయమైనవని పేర్కొన్న నాయకులు, ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాలబండ నీలకంఠ, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, ప్రధాన కార్యదర్శి కరే రాము, నాయకులు చంద్రశేఖర్, సోమేశ్, కడివేల్ల ఉరుకుందు తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# లారీ ఎక్కి నవ వధువు జంప్

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప జిల్లా దువ్వూరు మండలంలోని మురళి నగర్ గ్రామానికి చెందిన గురువు రెడ్డి కుమారుడు చంద్రఓబుల రెడ్డి కి పెళ్లి సంబంధం నిమిత్తం చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామానికి చెందిన మ్యారేజ్ ఆర్గనైజర్ కేశవరెడ్డి, గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన షబీనా, విజయవాడకు చెందిన లక్ష్మీ, శాలిని, నందిగామకు చెందిన జానీ భాష లు కలిసి జ్యోతి రెడ్డి అనే నవ వధువుతో వివాహ నిశ్చయం చేసి, వరుడు తరఫున రెండు లక్షల రూపాయలు ప్యాకేజీగా నిర్ణయించి, గుంటూరులోని పెద్దకాకాని గుడిలో వివాహం నిర్వహించారు.వివాహం అయిన వారంపాటు తర్వాత, నవ వధువు జ్యోతి రెడ్డి వరుడు ఇంటి నుండి కొంత బంగారు ఆభరణాలు తీసుకొని అర్ధరాత్రి సమయంలో లారీ ఎక్కి పారిపోయిందని వరుడు చంద్రఓబుల రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది.పై కేసు విచారణలో భాగంగా ఈ రోజు తేదీ 24.06.2025న మోసపూరితంగా మోసం చేసిన నలుగురు వ్యక్తులను ు జానీ భాష, లక్ష్మీ దేవి, కేశవరెడ్డి, శాలిని లను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. కాగా నవ వధువు జ్యోతి రెడ్డి కొంతమంది మ్యారేజ్ ఆర్గనైజర్లు ఇంకా అరెస్టు కావలసి ఉంది.

## ఉప్పర్లపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

తుగ్గలి:ఉదయం న్యూస్:



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లె గ్రామం నందు బుధవారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పా వేణు,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి,గ్రామ రైతులు మరియు మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైన్ ఫెడ్ ఏరియా డెవలప్మెంట్ కార్యక్రమం పై రైతులకు అవగాహన చేసి ఈ పథకంలో భాగంగా 30 మంది రైతులను ఎంపికచేశారు. అదేవిధంగా రైతులకు కౌలు కార్డు గురించి తెలిపి మరియు కౌలు కార్డు యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మి నారాయణ,ఎంపీఈఓ నాగరాజు,శిరీష, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి పై దృష్టి సారించండి

**అధికారులకు ఎంపీపీ పిలుపు**

**మఠం దేవస్థానం పై ప్రత్యేక శ్రద్ధ చూపండి**

**మండల సర్వసభ్య సమావేశంలో**

**చిలేకంపల్లి వీరనారాయణరెడ్డి**

బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి



మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనులపై అధికారులందరూ దృష్టి సారించాలని బ్రహ్మంగారి మఠం మండల పరిషత్ అధ్యక్షులు చిలేఖాంపల్లి వీరనారాయణరెడ్డి పిలుపునిచ్చారు బుధవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఈశ్వర ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర హాజరవ్వగా ఎంపీపీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు హాజరయ్యారు సమావేశంలో పలువురు సభ్యులు అనేక సమస్యల గురించి పాలకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించాలని అధికారులు కోరారు ఎంపీపీ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతన్నలకు అవసరమైన మేరకు తెలుగు గంగ ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా సాగునీటిని అందించేందుకు సకాలంలో తెలుగు గంగా అధికారులు నీటిని వదలాలని ఆయన పేర్కొన్నారు మండల వ్యాప్తంగా త్రాగునీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు కోరారు అలాగే వచ్చే వర్షాకాలం సీజన్లో అనేక రకాలైన వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్ని గ్రామాలలో తగు చర్యలు తీసుకొని కావలసిన మందులను ప్రజలకు అందించి సహకరించాలన్నారు అలాగే విద్యాశాఖ అధికారులు కూడా పాఠశాలలను సక్రమంగా నిర్వహిస్తూ విద్యను అభివృద్ధి బాటలో పయనింపజేయాలని ఆయన కోరారు అలాగే ఆశ్రమం దగ్గర నిర్వహిస్తున్న అంబేద్కర్ గురుకుల పాఠశాల లో పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆయన కోరారు మండలంలోని రైతన్నలకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి కావలసిన విత్తనాలు వగైరాలన్నీ మంచి రకంలో అందించాలని వ్యవసాయ అధికారులు కోరారు అలాగే బ్రహ్మంగారి మఠం నుంచి హైదరాబాదు విజయవాడ అనంతపురం నెల్లూరు తిరుపతి తదితర ప్రాంతాలకు గతంలో బస్సు నడిపే వారిని ప్రస్తుతం బ్రహ్మంగారిమఠం నుంచి ఎక్కడికి కూడా బస్సులు నడపడం లేదని రవాణా శాఖ అధికారులు ఇప్పటికైనా గుర్తించి విజయవాడ హైదరాబాదు నెల్లూరు తిరుపతి నగరాలకు పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం నుంచి ఏపీఎస్ఆర్టీసీ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆయన కోరారు ఇంకా మండలంలో ఉన్న అనేక రకాలైనటువంటి సమస్యలను సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వాటి పరిష్కారాన్ని కనుగొని పూర్తి చేయాలని ఎంపీపీ సంబంధ అధికారులకు విజ్ఞప్తి చేశారు మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రియతమ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మైదుకూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలు బ్రహ్మంగారిమఠం దువ్వూరు చాపాడు కాజీపేట మైదుకూరు మండలాలలోని రైతులందరికీ అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని నూతన గోడౌన్ల నిర్మాణం చేపట్టి రైతుల యొక్క ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు మన ప్రియతమ నేత ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేస్తామన్నారు త్వరలోనే మార్కెట్ యార్డ్ నూతన ఏసీ గోడౌన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం కూడా ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కాలంలో ప్రజలకు రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర కిషోర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చిన్న పల్లె సుబ్బారెడ్డి అన్ని శాఖలకు చెందిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విద్యాశాఖ అధికారులు మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు ఇతర నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె సీమల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట

రాయచోటి, జూన్ 25: (ఉదయం ప్రతినిధి )



పల్లసీమల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు .బుధవారం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం, రామాపురం మండలాలలో మంత్రి పర్యటించారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోక ప్రయాణానికి దుర్భరంగా మారిన అనేక గ్రామాలను గ్రామీణ రోడ్లను పరిశీలించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో గోళం మట్టి గ్రామీణ రోడ్లపై వేసిన పాపాన పాలు పోలేదని విమర్శించారు. గ్రామీణులు మండల కేంద్రానికి, ఇతర ప్రాంతాలకు పోవాలంటే అనేక ఇబ్బందులకు గురి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామీణ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధతో గుంతలను పూడ్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామీణ రోడ్లను సుందరంగా నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామాలకు కావలసిన కనీస వసతులు అన్నింటిని కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఏ పల్లెలో కూడా తాగునీటి అద్దడి లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే మురుగునీటి కాలువలు, సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ సదస్సులు నిర్వహించి ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించడం చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటే కచ్చితంగా పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.రాయచోటి నియోజకవర్గం చిన్న మండెం మండలంలోని బోర్రెడ్డి గారి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. గ్రామస్తుల అభ్యర్థనలు, సమస్యలు స్వయంగా విన్న మంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.చిన్నమండెం మండలం, కమ్మపల్లె నుంచి చిన్నర్సుపల్లె వరకు నూతన రోడ్డు నిర్మించేందుకు బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రిడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. చిన్నమండెం మండలం, గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రాయచోటి టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు మంత్రి గారిని కలిసి తమ సమస్యలు వినిపించి పలు వినతిపత్రాలు అందజేశారు. ప్రజల అర్జీలపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.టిడిపి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు జివిస్ మూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా విభిన్న అంశాలపై ఆయన మంత్రి తో చర్చించారు.

## వైయస్సార్ పార్టీకి నేను దూరం-బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి..

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఎన్నో ఏళ్లుగా ఉన్న వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రస్తుతం నేను దూరంగానే ఉన్నానని బి.మఠం ఎంపీపీ చిలేకంపల్లి వీరనారాయణరెడ్డి స్పష్టం చేశారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు,మండల సాధారణ సర్వసభ్య సమావేశం అనంతరం ఆయన చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ తాను వైఎస్ఆర్సిపికి దూరంగానే ఉన్నట్లు ఆయన తెలియజేశారు.వైఎస్ఆర్సిపి పార్టీకి నేను ఎనలేని సేవ చేశానని ఆయన తెలియజేశారు.వైఎస్ఆర్సిపి పార్టీలో నేను ఎవరిని విభేదించి రాలేదని,తనకు ఇక అవసరం లేదని తలంచి అందుకే బయటకు వచ్చానన్నారు.ప్రతి మనిషికి ఏదో ఒక అవసరాలుంటాయని,ఎన్ని రోజులు కష్టాలు అనుభవించలేదని,ఆ కష్టాల నుండి విముక్తి పొందాలనే నేను బయటికి వచ్చానన్నారు.నేను ఈ పదవిలో నా చేతనైన మటుకు న్యాయం చేయడానికే కృషి చేస్తున్నానని, ఎవరికి ఇబ్బందులు పెట్టకూడదనే ఉద్దేశంతోనే పాలన సాగిస్తున్నట్లు ఆయన వివరించారు.ఎవరైతే ప్రజలకు మేలు చేసినచో వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని ఆయన తెలియజేసారు.ఎవరి ఇబ్బందులు వారికి ఉంటాయని,ఆ ఇబ్బందులు ఎన్ని రోజులైనా భరించలేమన్నారు.తనకంటూ ఒక కుటుంబం అనేది ఉందని,ఆ కుటుంబాన్ని కాపాడుకోవడానికి నేను పార్టీ నుంచి బయటికి వచ్చానని ఆయన అన్నారు.

## గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనులు ప్రారంభానికి టెండర్ ను పిలవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

గడ్డం నారాయణరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి

నందవరం(ఉదయం న్యూస్ )



ఎమ్మిగనూరు నియోజవర్గం సంబంధించిన గురు రాఘవేంద్ర ప్రాజెక్టులోని సాగునూరు పులిచింత చిలకళదోన స్కీములను రిపేరు చేసి రైతులకు అందుబాటులో తీసుకురావాలని ఈనెల 19వ తేదీ గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో నందవరం, ఎమ్మిగనూరు మండలంలోని రైతులు సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొని గురు రాఘవేంద్ర ఎత్తుపోతల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అయితే ఆ రోజున అధికారులు అందుబాటులో లేకపోయినా ఫోన్ లో మాట్లాడుతూ వారం రోజుల్లోపు టెండర్లకు పిలిపించి పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు నాయకులు వినడం జరిగింది.అయితే అధికారులు స్పందించి ఈనెల 21వ తారీఖున ఎత్తిపోతల పథకానికి పనులు ప్రారంభానికై టెండర్ ప్రక్రియ మొదలుపెట్టి,23వ తేదీ నుండి జూన్ 30 వరకు ఈ టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.ఒకటో తారీఖున టెండర్ ఓపెన్ చేసిన తరువాత కాంట్రాక్టర్ తో అతిత్వరగా మొదటిగా స్కీమ్ లు మొదలు కావాడానికి కావాలసిన ముందుగా ట్రాన్సఫార్మార్లు మోటార్లు 15 రోజుల లోపల రిపేరి చేసి రైతులకు నీళ్లు ఇచ్చే ప్రక్రియను మొదలు పెట్టాల్సిందిగా కోరుతున్నాము.ధర్నాలో పాల్గొన్న రైతులు నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు అందరి తరుపున గురు రాఘవేంద్ర ప్రాజెక్టు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.అలాగే ఆరోజు వచ్చిన రైతులు రైతులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు రైతులకు అందరికీ సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారం తెలుపుకొనుచున్నాము.ల్ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గడ్డం నారాయణరెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి,మిట్ట సోమపురం సర్పంచ్ నరసింహులు మాచాపురం సర్పంచ్ కోటేశ్వరరావు ఇబ్రహీంపురం సర్పంచ్ ప్రకాష్ రెడ్డి ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శాంతిరాజు నందవరం చుక్కా మల్లేష్ కులురు ,శేశిరెడ్డి ,కైరవాడి వెంకటేష్ , చక్కెరప్ప గోవిందు, నాగులదిన్నె, చిన్న కొత్తిలి ,మాజీ సర్పంచులు ప్రభాకర్ ,సోమన్న ,శివ ,సుధాకర్ ,గోవిందు , నందవరం వైస్ ఎంపీపీ మరియు నందవరం మండల రైతులు ఎమ్మిగనూరు మండల రైతులు పాల్గొన్నారు.

# పార్టీ విధి విధానాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లండి


తుగ్గలి: ఉదయం న్యూస్:



**వైసీపీ నేతలకు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచన.**

**తాడేపల్లిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ను కలిసిన వైసిపి నేతలు జిట్టా నగేష్ యాదవ్,నారాయణ నాయక్ లు.**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధాలనాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ కు, మాజీ జెడ్పిటిసి రాష్ట్ర వైసీపీ ఎస్టీ విభాగపు జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్ లకు సూచించారు.వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిను తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జిట్టా నగేష్ యాదవ్,నారాయణ నాయక్ లు కలిశారు.ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జిట్టా నగేష్ యాదవ్ ను నారాయణ నాయక్ లను ఆప్యాయంగా పలుకరించారు.నియోజకవర్గములో రాజకియ పరిస్థితులు,ఇటీవల నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఆరా తీశారు.మన పార్టీ విధి విధానాలను నియోజకవర్గముతో పాటు జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్లాలని అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు.అలాగే అధికార పార్టీ చేస్తున్న దురాఘతాలను కూడా ఎప్పటికప్పుడు ఎండగుడుతూ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.పార్టీ క్యాడర్ కి ఎప్పటికప్పుడు ధైర్యాన్నిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జగన్ మోహన్ రెడ్డి తో భేటి అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీ కార్యక్రమాలు భవిష్యత్లో మరింత చురుగ్గా సాగుతాయన్నారు.జగన్ మోహన్ రెడ్డి పర్యటనలను,అలాగే వైసీపీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని వీటిని ఏమాత్రం లెక్క చేసే పరిస్థితి ఉండదన్నారు.తాము ప్రజల కోసం పని చేస్తున్నామని ప్రజలకు నష్టం కల్గించే పనులు చేస్తే పోరాటం తప్పదన్నారు. కార్యకర్తలకు చిన్న ఇబ్బంది కలిగిన అధినేత జగన్ వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి నేరుగా స్పందిస్తున్నారన్నారు.భవిష్యత్ లో తమ పార్టీ కార్యక్రమాలు మరింత విస్తృతంగా ఉంటాయని వారు స్పష్టం చేశారు.



## తాడిపత్రి అసెంబ్లీ టిడిపి అబ్జర్వర్ గా ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు

తుగ్గలి: ఉదయం న్యూస్:

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం టిడిపి అబ్జర్వర్ గా కర్నూలు ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడును టిడిపి అధిష్టానం నియమించడంతో బుధవారం తాడిపత్రి పట్టణంలో టిడిపి మండల,గ్రామ మరియు పట్టణ కమిటీలు ఎన్నికల నిర్వహించేందుకు తాడిపత్రికు వెళ్లి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు మాట్లాడుతూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తాడిపత్రి నియోజకవర్గ అబ్జర్వర్ గా బాధ్యతలు స్వీకరించి తన విధులను సక్రమంగా నిర్వహిస్తానని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు తెలియజేశారు.

# రాహు కేతు దోష పూజలు జరిపించుకున్న గూగుల్ వైస్ చైర్మన్

ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి జూన్ 25



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమా నిత్య రాహు కేతు దోష నివారణ పూజలను గూగుల్ వైస్ చైర్మన్ తోట చంద్ర శేఖర్ కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. బుధవారం రాహుకాల సమయంలో కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి స్వాగతం పలికారు తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం తోట చంద్ర శేఖర్ కు శాలువా తో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్థప్రసాదాలు ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి అందజేశారు

# హమ్మయ్య యుద్ధం ముగిసింది !

ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్ధాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహ
సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి.




# నేతలపైనే కాదు.. అనుచరులపైనా నిఘా

హైదరాబాద్: ఫోన్ అక్రమ ట్యాపింగ్ కోసం స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు బృందం వ్యవహరించిన తీరు విస్తుగొలుపుతోంది. ఎవరినైనా లక్ష్యంగా చేసుకుంటే వారితోపాటు వారి అనుచరులు, డ్రైవర్లు, వ్యక్తిగత సహాయకులు, ఇంట్లో పని మనుషుల సెల్‌ఫోన్లపైనా నిఘా ఉంచిన తీరు సిట్ దర్యాప్తులో బహిర్గతమవుతోంది. రేవంత్‌రెడ్డి, బండి సంజయ్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఈటల రాజేందర్.. ఇలా అందరిపై ఇదే రీతిలో వ్యవహరించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఉదాహరణకు రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేసుకొని ఆయన సోదరుడు కొండల్‌రెడ్డిపై దృష్టి పెట్టారు. కొండల్‌రెడ్డి సన్నిహితులు సుభాష్‌రెడ్డి, కపిల్ ఫోన్ సంభాషణలనూ రహస్యంగా విన్నారు. అలాగే బండి సంజయ్ అనుచరులు బోయినపల్లి ప్రవీణ్‌రావు, తిరుపతి ఫోన్లపై నిఘా ఉంచారు. ఈటల రాజేందర్ తనయుడు నితిన్ పేరిట ఉన్న ఫోన్‌పై నిఘా పెట్టారు. అయితే ఆ ఫోన్‌ను రాజేందర్ స్వయంగా వినియోగించారు. మరోవైపు రాజేందర్ సతీమణి జమున నిర్వహించే జమున హేచరీస్ పేరిట నమోదై ఉన్న మొబైళ్లతోపాటు రాజేందర్ బంధువు, జమ్మూకశ్మీర్ మాజీ డీజీపీ గోపాల్‌రెడ్డి ఫోన్లపై నిఘా ఉంచినట్లు గుర్తించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని లక్ష్యంగా చేసుకొని ఆయన కుటుంబ వ్యాపార సంస్థలకు చెందిన సుమారు 40 మంది ఉద్యోగుల సెల్‌ఫోన్లపై నిఘా ఉంచారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కేఎస్ రత్నం.. ఇలా పలువురు నేతల పట్ల ఈ తీరులోనే వ్యవహరించారు. కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డిపైనా నిఘా ఉంచారు.ఎస్ఐబీ ఇచ్చిన జాబితాలో వారు సైతం..: గత భారాస ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలపైనా గురి కొనసాగింది. 2023 నవంబరు 15 నుంచి 30 వరకు 4,013 ఫోన్ నంబర్లపై నిఘా ఉంచినట్లు సిట్ గుర్తించింది. ఇందులో పొలిటికల్ ట్యాపింగ్‌కు సంబంధించి 618 నంబర్లను ఎస్ఐబీ సిట్ అధికారులకు ఇచ్చింది. ఈ జాబితాలో భారాస నేతలు సైతం ఉండటం గమనార్హం.

మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తదితరులపై దృష్టి పెట్టినట్లు తేలింది.

# కుమార్తె రాసిన మరణ శాసనం!



హైదరాబాద్:ఒక యువకుడి మోజులో పడి కన్నతల్లిని దారుణంగా హత్య చేసిందొక బాలిక. అతడితో ప్రేమ వద్దన్నందుకు ఈ ఘాతుకానికి పాల్పడింది. ప్రియుడు, అతడి సోదరుడితో తల్లిని హత్య చేయించింది. వారు ఇంట్లో తల్లిని హతమారుస్తుంటే.. నిందితురాలు బయట కాపలా కాసింది. అమ్మ కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నా కనికరం చూపలేదు. ఈ అమానుష ఘటన హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆమె ప్రియుడి సోదరుడు ఇద్దరూ మైనర్లు కావడం గమనార్హం. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు..

చంపేద్దామా.. నన్ను చావమంటావా..!

మహబూబాబాద్ జిల్లా ఇనగుర్తి మండల కేంద్రానికి చెందిన సట్ల అంజలి (39) తెలంగాణ సాంస్కృతిక కళాకారుల బృందంలో కళాకారిణి. ఈమెకు 20 ఏళ్ల క్రితం వివాహమైంది. మొదటి భర్తతో కలిగిన కుమార్తె (15) ఉండగా.. అతడు మృతి చెందడంతో.. అంజలి రవిని రెండో పెళ్లి చేసుకున్నారు. తర్వాత మరో కుమార్తె జన్మించింది. ఏడాది క్రితం రెండో భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. ఇద్దరు కుమార్తెలతో కలిసి షాపూర్‌నగర్ హెచ్ఎంటీ సొసైటీలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. పదో తరగతి చదువుతున్న పెద్ద కుమార్తెకు నల్గొండ జిల్లా కట్టంగూర్‌కి చెందిన డీజే నిర్వాహకుడు శివ (19) ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. ఇద్దరూ తరచూ ఫోన్‌లో చాటింగ్ చేస్తుండేవారు. ఇది ప్రేమగా మారినట్లు తెలుసుకున్న అంజలి కుమార్తెను మందలించారు. అయినా మార్పు రాకపోవడంతో ఆమెకు, తల్లికి ఒకసారి పెద్ద గొడవ జరిగింది. ఈ క్రమంలో తల్లిని చంపేద్దామని బాలిక చాటింగ్ ద్వారా శివకు చెప్పగా తొలుత నిరాకరించాడు. 'నేను చనిపోయి, నీ పేరు మీద ఆత్మహత్య లేఖ రాస్తా'నని అతడిని బెదిరించడంతో అంగీకరించాడు. ఈ నెల 19న బాలిక ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తల్లి 20న జీడిమెట్ల ఠాణాలో కిడ్నాప్ కేసు పెట్టారు. కానీ బాలిక 20వ తేదీ రాత్రి ఇంటికి తిరిగి వచ్చింది. 23న తన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

మెడకు చున్నీ బిగించి: శివ, అతని సోదరుడు (17) కలిసి బైక్‌పై సోమవారం మధ్యాహ్నం 3.30 సమయంలో బాలిక ఇంటికి వచ్చారు. అమ్మ ఇంట్లో ఉందంటూ వారిద్దరినీ లోపలికి పంపిన బాలిక.. ఎవరూ రాకుండా బయట కాపలా కాసింది. ఇంట్లోకి వెళ్లిన నిందితులు.. అంజలి మెడను చున్నీతో బిగించారు. పెనుగులాటలో కింద పడడంతో ఆమె తలకు గాయమైంది. గొంతు బిగుసుకుపోవడంతో ముక్కులోంచి రక్తం కారుతూ అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. ఈ సమయంలో బాలిక చెల్లెలు పాఠశాల నుంచి రాగా, 'అమ్మ ఇంట్లోకి రావొద్దని చెప్పింది..' అంటూ చెల్లిని నిందితురాలు పక్కింటికి పంపింది. అంజలి చనిపోయిందనుకుని శివ సోదరులు వెళ్లిపోయాక.. చిన్న కుమార్తె ఇంటికి వచ్చింది. మెడకు చున్నీతో నేలపై పడి కొట్టుకుంటున్న తల్లిని చూసి నిర్ఘాంతపోయింది. ఆసుపత్రికి తీసుకెళ్దామని అక్కకు చెబితే ఆమె పట్టించుకోలేదు. పైగా బయటికి వెళ్లిపోయిన శివకు నిందితురాలు ఫోన్ చేసి.. 'అమ్మ ఇంకా బతికే ఉంది.. వచ్చి చంపెయ్' అని చెప్పింది. దీంతో శివ, సోదరుడు మళ్లీ తిరిగొచ్చారు. మరోసారి చున్నీ బిగించి అంజలి ఊపిరిని ఆపేశారు. వారొచ్చే సమయానికి నిందితురాలు.. తన చెల్లెలిని ఏమార్చి మళ్లీ పక్కింటికి పంపింది.

ఆత్మహత్య అంటూ నాటకం: తల్లి చున్నీతో ఉరి వేసుకుని చనిపోయిందంటూ బంధువులకు నిందితురాలు ఫోన్ చేసి చెప్పింది.

# యుద్ధ విరామం

వాషింగ్టన్, టెల్ అవీవ్, టెహ్రాన్: రణరంగంగా మారిన పశ్చిమాసియా శాంతించింది. ఇజ్రాయెల్, ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారికంగా ప్రకటన చేశారు. ఆ తర్వాత యుద్ధ విమానాలు శాంతించాయి. అయితే అంగీకారం కుదిరిన 3 గంటల్లోనే ఇరాన్ తమపై క్షిపణులను ప్రయోగించిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ప్రతి దాడుల హెచ్చరికలు చేసింది. అంతేకాదు.. ఇరాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు బయలుదేరాయి. అయితే ట్రంప్ హెచ్చరికలతో అవి వెనక్కి వచ్చాయి. ఇజ్రాయెల్ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. తాము కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నామని, ఎటువంటి దాడులు చేయలేదని స్పష్టంచేసింది. మరోవైపు కాల్పుల విరమణను రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వాగతించారు. సౌదీ అరేబియా, ఈజిప్టు కూడా స్వాగతించాయి.

ముగిసిన 12 రోజుల యుద్ధం

ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై క్షిపణులతో సోమవారం రాత్రి పరిమితంగా ఇరాన్ దాడులు చేసిన అనంతరం మంగళవారం ఉదయం కాల్పుల విరమణను ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ ప్రకటనకు, కాల్పుల విరమణ అమల్లోకి రావడానికి మధ్య ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ప్రతిగా ఇరాన్ జరిపిన దాడుల్లో నలుగురు ఇజ్రాయెలీలు మరణించారు. ట్రంప్ ప్రకటన అనంతరం.. కాల్పుల విరమణను అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. అటు యుద్ధాన్ని ఆపేసినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. 'కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. దానిని దయచేసి ఉల్లంఘించకండి' అంటూ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేశారు. ఆ వెంటనే ట్రంప్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని నెతన్యాహు ప్రకటించారు. ఉల్లంఘన జరిగితే ప్రతీకార చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అన్ని యుద్ధ లక్ష్యాలను సాధించిందని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీకి తెలిపారు.

శనివారం తాము జరిపిన దాడులు ఇజ్రాయెల్‌కు ఉపయోగపడ్డాయని, దీంతో ఆ దేశం కాల్పుల విరమణకు అంగీకరించిందని శ్వేతసౌధం ప్రకటించింది. ఖతార్ ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించిందని వివరించింది.

కాల్పుల విరమణపై ట్రంప్ ప్రకటన, దానిని ఉల్లంఘించిందన్న ఇజ్రాయెల్ ఆరోపణలపై ఇరాన్ స్పందించలేదు. చర్చల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ భాగమయ్యారా లేదా అనేది తెలియలేదు. అయితే అంతకుముందే దాడులను నిలిపేసేందుకు సిద్ధమవుతున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. ఇరాన్ కాలమానం ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఇజ్రాయెల్ కాల్పుల విరమణను అమల్లోకి తీసుకొచ్చిందని వెల్లడించారు.

శ్వేతసౌధంలో మీడియాతో మాట్లాడుతున్న ట్రంప్

డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం

కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ ఇరుదేశాలు పరస్పరం దాడులు చేసుకోవడాన్ని డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇరాన్, ఇజ్రాయెల్‌లు కాల్పుల విరమణను ఉల్లంఘించాయని విమర్శించారు. 'ఆ బాంబులను వేయొద్దు. అలా చేస్తే అది తీవ్ర ఉల్లంఘనే. మీ పైలట్లను తక్షణమే వెనక్కి రప్పించండి' అని ఇజ్రాయెల్‌ను ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ మళ్లీ అణ్వాయుధాల జోలికి వెళ్తే తీవ్ర పరిణామాలుంటాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్చరించారు. ఇరాన్‌కు అణ్వాయుధాలు అందకుండా చేయడంలో అమెరికా నిబద్ధతను చాటుకున్నామని తెలిపారు.

ఖతార్, ఇరాక్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేసిందని భారత్‌లోని ఇరాన్ రాయబారి ఇరాజ్ ఎలాహి తెలిపారు. ఇలా ప్రపంచంలోని ఏ దేశమూ అమెరికా సైనిక స్థావరాలపై దాడి చేసే ధైర్యం చేయలేదని, తాము చేశామని పేర్కొన్నారు. అమెరికా ఇంకోసారి ఇరాన్‌పై దాడి చేయడానికి ప్రయత్నిస్తే.. ప్రతి దాడి చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు.

ఇరాక్‌లో రాడార్ వ్యవస్థల ధ్వంసం

ఇరాక్‌లోని సైనిక స్థావరాలపై సోమవారం రాత్రి డ్రోన్లతో ఇరాన్ దాడులు చేసింది. ఇందులో కొన్ని అమెరికా స్థావరాలున్నాయి. ఈ విషయాన్ని ఇరాక్‌తోపాటు అమెరికా మంగళవారం ధ్రువీకరించింది. ఉత్తర బాగ్దాద్‌లోని క్యాంప్ తాజీలో, ధికర్ ప్రావిన్సులోని ఇమామ్ అలీ స్థావరంలో రాడార్ వ్యవస్థలను ఇరాన్ ధ్వంసం చేసిందని ఇరాక్ సైన్యం అధికార ప్రతినిధి సబా అల్-నామన్ తెలిపారు. మిగిలిన చోట్ల దాడులను అడ్డుకున్నామని వెల్లడించారు.

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

### జూలై 1నుంచే అమల్లోకి కొత్త రేట్లు

న్యూఢిల్లీ:రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మొయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

నెల్లూరు: మాజీ సీఎం జగన్ పర్యటనలో సింగయ్య మృతి చెందడం దారుణమని, దీనికి జగన్ బాధయత వహించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.. జగన్ సైడ్ బోర్డు మీద నిలబడి ప్రయాణం చేయడమే తప్పని... జగన్ షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే సంఘటన జరిగిందన్నారు. ఫేక్ వీడియో అనడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆకుతోట గిరిజనకాలనీ నుంచి ఇందిరా భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు షర్మిల. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం అందరికీ అవసరమన్నారు. జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనంలోకి వచ్చిన పరిస్థితి లేదని... ఇప్పుడేమో జనసమీకరణతో బలప్రదర్శన చేస్తున్నారని [illegible] అయ్యారు. 'జగన్‌కు నిబంధనలు, ఆంక్షలు ఉండవు.
మూడు బండ్లు అంటే, ముప్పై బండ్లతో వెళతారు. జగన్ మోదీ దత్తపుత్రుడనా? కార్ల కింద మనుషులని నలుపుకుంటూ పోతూ, మానవత్వం గురించి మాట్లాడుతారా? జగన్‌కు అసెంబ్లీకి వెళ్లి సమాధానం చెప్పే దమ్ము లేదు. రుషికొండలని ఎందుకు గుండుగొరిగారు? మద్యపాన నిషేధం చేస్తామని ఎందుకు కుంభకోణానికి పాల్పడ్డారు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి తన అవసరం ఉందని పంపించారని తెలిపారు. తనకు, జగన్‌కు ఉన్న విభేదాలు, రాష్ట్ర సమస్యలతో పోల్చితే చాలా చిన్నవన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే తమకు విభేదాలు వచ్చాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పోరాడగలదని స్పష్టం చేశారు. జగన్, వైఎస్ కుమారుడు అయినా మోదీకి దత్తపుత్రుడిగా ప్రతి బిల్లులోనూ బీజేపీకి మద్దతిచ్చారన్నారు. అదానీ, అంబానీలతో పాటు ఎవరికి ఏ మేలు కావాలన్నా చేశారని.. మెడలు వంచుతానని చెప్పి.. తానే మెడలు వంచారంటూ వ్యాఖ్యలు చేశారు. మన రాష్ట్రానికి ఏ మేలూ చేయని పార్టీ బీజేపీ అని విమర్శించారు. పదిహేనేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ వెన్నుపోటు పొడుస్తుందన్నారు. ఇప్పుడు పోలవరానికి డబ్బులు ఇస్తామంటున్నారని... అయితే పార్లమెంటులో ఒక్క ఎంపీ కూడా పోలవరం ఎత్తు 45 ఉండాలని ప్రశ్నించే వారేలేరన్నారు. న్యూఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తామన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతుకి రూ.20వేలు ఇస్తామని, ఇప్పటికీ ఇవ్వలేదని విమర్శించారు. 80 లక్షల మంది రైతులు ఉంటే, 45 లక్షలకు కుదించారన్నారు. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళలకు ఉచిత బస్సు బ్రహ్మాండంగా అమలు చేస్తుంటే, ఏపీలో ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే ఫించను ఇస్తామన్నారని అన్నారు. 'మిమ్మల్ని ప్రశ్నిస్తున్న మా నాలుకలు మందమా? ప్రజలని మోసం చేస్తున్న మీ నాలుకలు మందమా? వెంటనే అన్ని పథకాలు, హామీలని నెరవేర్చాలని' వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కాగా.. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షర్మిల.. పక్కనే ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించడాన్ని ఏపీసీసీ చీఫ్‌తో పాటు కాంగ్రెస్ నేతలు మరవడం చర్చకు దారి తీసింది.

## కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

హైదరాబాద్:గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి-కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని,


తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

**రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ**

న్యూఢిల్లీ: గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల ప్రక్రియ సమగ్రతపై అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.

ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ ప్రక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు



జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గి÷డ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

# మృత్యువులా దూసుకువచ్చిన లారీ

**వాహనాలపై దూసుకు పోవడంతో ముగ్గురు మృతి**

**అనకాపల్లి:** మృత్యువులా దూసుకువచ్చిన ఓ లారీ ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలి వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికులు, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. కూడలి వద్ద సిగ్నల్ పడడంతో వాహనాలు ఆగి ఉన్న సమయంలో గాజువాక నుంచి

అనకాపల్లి వైపు ఓ లారీ అమితవేగంతో వచ్చి ముందు ఆగి ఉన్న మూడు కార్లు, 10 వరకు ద్విచక్రహనాలను ఢీకొడుతూ దూసుకుపోయింది. అదే సమయంలో పరవాడ వైపు వెళ్తున్న కంటెయినర్ లారీని ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లిలోని రింగురోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్యనాయుడు (55), విశాఖపట్నం జిల్లా అగనంపూడికి చెందిన యర్రప్పుడు (30) మృతిచెందారు. గాయపడిన ఏడుగురు అనకాపల్లి ఆసుపత్రిలో, మరో తొమ్మిదిమంది అగనంపూడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మిర్చియార్డులో వైకాపా నేతల హంగామా

**జగన్‌పై, అనుచరులపై పోలీసుల కేసు**

గుంటూరు: మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు అయ్యింది. జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కీలక నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గత ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం యార్డ్‌కు వెళ్లారు జగన్. కానీ అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా సృష్టించారు. దీంతో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపై పోలీసులు

కేసు నమోదు చేశారు. ఫ్యాన్ పార్టీ నేతలకు 41 ఏ నోటీసులు అందజేస్తున్నారు. మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు, కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేతలు పేర్నినాని, కొడాలి నాని, తలశిల రఘురాంతో పాటు జగన్‌పై గతంలోనే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లోనే కేసు నమోదు అయ్యింది. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత అందుబాటులో ఉన్న నేతలకు నోటీసులు జారీ చేశారు. పిలిచినప్పుడు నల్లపాడు స్టేషన్‌కు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ÷ూగా.. మిర్చి రైతులను పరామర్శించేందుకు గత ఫిబ్రవరి 19న గుంటూరులోని మిర్చియార్డుకు వచ్చారు వైఎస్ జగన్. ఆ సమయంలో గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని పెద్ద సంఖ్యలో ర్యాలీలు, పరామర్శకు అనుమతి లేదని పోలీసులు ముందుగానే చెప్పారు. అయినప్పటికీ... జగన్, వైసీపీ నేతలతో కలిసి భారీగా మిర్చియార్డుకు వచ్చి నానా హంగామా సృష్టించారు. మిర్చి బస్తాలను ధ్వంసం చేశారు. అంతేకాకుండా కొన్ని మిర్చి బస్తాలను అపహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 19న తొమ్మిది మందిపై కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు.. వారికి నోటీసులు పంపిస్తున్నారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు రావాలని, తమకు చెప్పకుండా ఊరు వదిలి, దేశం వదిలి పోవొద్దని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. వైసీపీ నేతలకు నోటీసులు ఇస్తున్న పోలీసులు జగన్‌కు నోటీసులు ఇస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది.

గతంలో నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో రఘురామకృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి జగన్‌పై కేసు నమోదు చేసి ఏడాది దాటింది. ఇంత వరకు ఆయనకు నోటీసులు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు నెలల క్రితం మిర్చి యార్డులో ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించి యార్డులో హంగామా సృష్టించిన కేసులో వైసీపీ నేతలకు నోటీసులు ఇవ్వడం మొదలు పెట్టారు. మరి జగన్‌కు నోటీసులు ఇవ్వడంపై ఉత్కంఠ నెలకొంది.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

**విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ**

పుణె,అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర



దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టీ ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊ వ ో గా నా లే న ం ట ూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో

కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం

నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా..

విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకోనేందుకు ఉపయోగపడుతుంది.

# పహల్గామ్ దాడిపై కొనసాగుతున్న ఎన్ఐ దర్యాప్తు

**ఉగ్రవాదుల ప్రవేశంపై కూపీ లాగుతున్న పోలీసులు**

న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్ర దాడిపై కేంద్ర సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలను సేకరించింది. తాజాగా ఉగ్రవాదులు భారత్‌లోకి ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు చేపట్టగా అధికారులకు కీలక సమాచారం లభించింది. బాట్కోట్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్

జోథర్, హిల్ పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథర్‌లను అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించారు. వీరిద్దరు ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించినట్లుగా ఒప్పుకున్నారు. ఇక పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత.. ముగ్గురు ఉగ్రవాదులకు హిల్ పార్క్‌లోని ఒక గుడిసెలో ఉన్నట్లుగా తేలింది. ఈ ఉగ్రవాదులకు స్థానికులైన పర్వైజ్, బషీర్ ఆహారం, ఇతర వసతులు కల్పించినట్లుగా తేలింది. అంతేకాకుండా ఎప్పటికప్పుడు కమ్యూనికేషన్ చేరవేసినట్లుగా గుర్తించారు. ఇక ముగ్గురు ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని అబోటాబాద్ నుంచి ముజఫరాబాద్ మీదుగా పూంజ్-రాజౌరికి చేరుకున్నట్లు అధికారులు గుర్తించారు. సరిహద్దు కారిడార్ ద్వారా భారత్‌లోకి ప్రవేశించి ఉంటారని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇక నిఘా వర్గాల దర్యాప్తు మేరకు.. ముగ్గురు ఉగ్రవాదులు కూడా అధిక శిక్షణ పొందినవారుగా కనిపెట్టారు. శిక్షణలో అధునాతన పోరాట పటిమలు కలిగిన వారిగా తేల్చారు. అంతేకాకుండా రహస్య కదలికలు, మనుగడ వ్యూహాలు కలిగి ఉన్నట్లుగా తేలింది. పహల్గామ్‌కు ముందు జమ్మూకాశ్మీర్‌లోని స్రిన్నర్ ప్రాంతంలో జరిగిన దాడులతో పాటు పలు దాడుల్లో ఈ ముగ్గురు ఉగ్రవాదులు పాల్గొని ఉండొచ్చని భావిస్తున్నారు. ఇక ఉగ్రవాదుల కదలికలు గురించి డిజిటల్ పాదముద్రలు, కమ్యూనికేషన్ మార్గాలను దర్యాప్తు సంస్థ విశ్లేషిస్తోంది. ప్రత్యేక కమ్యూనికేషన్ ఉపయోగించడం వల్ల ట్రాకింగ్ కష్టతరంగా మారింది. ప్రధానంగా స్థానికుల మద్దతుతోనే ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లుగా గుర్తించారు. ప్రస్తుతం స్థానికులు ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాదులు చెలరేగిపోయారు. 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. స్త్రీలను, పిల్లలను వదిలిపెట్టి భర్తలను చంపేశారు. పదుల కొద్ది గాయపడ్డారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం.. పాకిస్థాన్‌పై కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఇక మే 7న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. మొత్తానికి పాకిస్థాన్ కాళ్ల బేరానికి రావడంతో భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.

# అక్రమాస్తుల కేసులో శ్రీధర్ విచారణ

**భారీగా ఆస్తులు గుర్తించిన ఎసిబి అధికారులు**

హైదరాబాద్: అక్రమాస్తుల కేసులో ఐదో రోజు మంగళవారం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ను కస్టడీలోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారించారు. మంగళవారంతో ఆయన కస్టడీ ముగియనుంది. కోర్టు అనుమతితో మరోసారి శ్రీధర్‌ను కస్టడీకి తీసుకునే ఆలోచనలో ఏసీబీ అధికారులు అన్నారు. ఇంత వరకు జరిగిన విచారణలో శ్రీధర్ అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ బ్యాంకు లాకర్లలో భారీగా ఆస్తి పత్రాలు, బంగారం స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు లాకర్లలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు విలువ సుమారు రూ. 5 కోట్లు పైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 6, 7, 8 పనులు పర్యవేక్షించిన నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ అక్రమాస్తుల చిట్టా అంతకంతకు పెరుగుతోంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అతన్ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే రూ. వందల కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించిన అధికారులు.. కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకుని విచారిస్తున్న క్రమంలో మరికొన్ని ఆస్తుల్ని కనుగొన్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న శ్రీధర్‌ను కోర్టు అనుమతితో ఏసీబీ అధికారులు ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సోమవారం అతని

బ్యాంకు లాకర్లను తెరిచారు. వాటిలో దొరికిన స్థిరాస్తుల పత్రాలు, బంగారం విలువ రూ.5 కోట్లపైనే ఉంటుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి సంబంధించి అరెస్టయిన మిగతా వారు కూడా అక్రమంగా సంపాదించిన సొమ్మును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులుగా పెట్టినట్లు ఏసీబీ అధికారులు ఆధారాలు సేకరించారు. శ్రీధర్ కస్టడీ గడువు మంగళవారంతో ముగియనుంది. ఈ క్రమంలో కోర్టు అనుమతితో అతన్ని మరోసారి కస్టడీకి తీసుకుని ప్రశ్నించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈగా పనిచేసిన శ్రీధర్‌పై ఏసీబీ అధికారులు ఈ నెల 11న కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అధికారుల సోదాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు గుర్తించారు. వాటి విలువ మార్కెట్ లెక్కల ప్రకారం రూ. 150 కోట్ల మేర ఉంటుందని అంచనా. శ్రీధర్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన అధికారులు తదుపరి దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం అనుమతితో తమ కస్టడీలోకి తీసుకుని ఈనెల 20వ తేదీ నుంచి విచారిస్తున్నారు.

# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

**రాజకీయాలకు అతీతంగా**

**ఉత్సవాల నిర్వహణ**

**భక్తులకు ఇబ్బంది లేకుండా**

**పక్కాగా ఏర్పాట్లు**

**అధికారులు,**

**ప్రజాప్రతినిధులతో సమీక్ష**

**పటిష్టాంగా ఏర్పాట్లు చేయాల**

**మంత్రి పొన్నం సూచన**




హైదరాబాద్: చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయ ంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవా లన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారు లను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతా యని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

**లెక్కల మాస్టార్‌పై ఫోక్సో కేసు నమోదు**

**విధుల నుంచి తొలగించిన ప్రభుత్వం**

సిమ్లా: 24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలామందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు. విద్యాశాఖ




సైతం వెంటనే స్పందించిందని, నిందితుడుని తక్షణమే సస్పెండ్ చేసిందని అధికారులు తెలిపారు.





# విజయ్‌తో లవ్‌లో త్రిష ...అంటూ పుకార్లు



ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.

# అనుపమ మూవీకి సెన్సార్ కష్టాలు

మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్‌టైనమెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారు. ఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి. ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసుకోవడం చాలా కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి ఒ/ం సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.

# హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్




తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

# ధనుష్ ..మీరెంత మంచి వారో ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక



కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్ లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి'




# నవీన్ చంద్ర షో టైమ్ ట్రైలర్ విడుదల

**టాలీవుడ్ యువ నటుడు నవీన్ చంద్ర, పోలిమేర ఫేం కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షో టైమ్'. ఈ సినిమాకు మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. నరేష్, రాజా రవీంద్ర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అనుకోకుండా మర్డర్ చేసిన నవీన్ చంద్ర కామాక్షి దంపతులు.. ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారు అనే కథతో ఈ సినిమా రాబోతుంది.**

## మీనాకుమారి బయోపిక్‌లో
# కియారా అద్వాణీ



బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మరో బయెపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్' గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనాకుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబావ్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరిం చేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,